క్లుప్తంగా

అగ్ని ప్రమాదంలో మొక్కజొన్న చొప్ప దగ్ధం



నడికూడ: ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో మొక్కజొన్న చొప్ప దగ్ధమైన ఘటన మండలంలోని రామకృష్ణపూర్ గ్రామంలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం రామకృష్ణపూర్ గ్రామానికి చెందిన నల్ల రాంరెడ్డి, నల్ల సాయిరెడ్డి, గూడ శ్రీనివాస్, పెండ్లి సుధాకర్ రెడ్డి, నల్ల జనార్దన్ రెడ్డిల వ్యవసాయ భూముల్లోని మొక్కజొన్న చొప్పకు ప్రమాదవశాత్తు నిప్పంటుకుని మంటలు వ్యాపించాయి. స్థానికుల సమాచారంతో పరకాలలోని అగ్నిమాపక కేంద్రం సిబ్బంది వచ్చి మంటలు ఆర్పివేయగా పెను ప్రమాదం తప్పింది. సంఘటన స్థలాన్ని దామెర ఎస్సై ముత్యం రాజేందర్ చేరుకొని పరిశీలించారు.

యువకుడికి తీవ్ర గాయాలు

దామెర: రహదారిపై పోసిన మొక్కజొన్న కంకుల కుప్ప కారణంగా యువకుడికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని ల్యాదెళ్లలో ఆలస్యంగా వెలుగుచూసింది. ఎస్సై ముత్యం రాజేందర్ తెలిపిన కథనం ప్రకారం మండలంలోని ల్యాదెళ్ల గ్రామానికి చెందిన ఆకునూరి రమేష్.. హైదరాబాద్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. కాగా, ఈనెల 21న రాత్రి తన ద్విచక్రవాహనంపై ల్యాదెళ్లకు వస్తున్నాడు. ఈక్రమంలో గ్రామ సమీపంలోని రైస్‌మిల్ వద్ద దామెర – ల్యాదెళ్ల ప్రధాన రహదారిపై ఇదే గ్రామానికి చెందిన మిరియాల మహేందర్ మొక్కజొన్న కంకులను ఆరబోయడంతో పాటు వాటికి అడ్డుగా రాళ్లను నిర్లక్ష్యంగా పెట్టాడు. దాంతో చీకట్లో అది గమనించకపోవడంతో రమేష్ ద్విచక్రవాహనం అదుపుతప్పింది. బైక్ కిందపడడంతో రమేష్ తలకు, కాళ్లు, చేతులకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే స్థానికులు రమేష్‌ను చికిత్స నిమిత్తం 108 వాహనంలో ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం రమేష్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. రమేష్ తండ్రి చంద్రయ్య ఫిర్యాదు మేరకు మహేందర్‌పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బుధవారం తెలిపారు.

ఆర్థికసాయం

ఐనవోలు: వేపచెట్టు కొమ్మ విరిగి పడగా.. ఆ చెట్టు కింద నిద్రిస్తున్న శ్రీజకు గాయాలై సోమవారం అర్ధరాత్రి మృతిచెందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు.. బాధిత కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించి ఓదార్చారు. ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి ఆర్థికసాయం అందజేశారు.

ఆటో - బైక్ ఢీ

నడికూడ: ఆటో – బైక్ ఢీకొనడంతో ఓ వ్యక్తితో పాటు 15 నెలల పాపకు గాయాలైన సంఘటన మండల కేంద్రంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఒజ్జల చేరాలు బైక్‌పై ఇంటి నుంచి బస్టాండ్ వైపునకు వెళ్తుండగా రాయపర్తి నుంచి హనుమకొండ వస్తున్న ఆటోను వాటర్ ట్యాంక్ వద్ద ఢీకొట్టాడు. ఆటో అదుపుతప్పి బోల్తాపడడంతో బైక్‌పై ఉన్న చేరాలతో పాటు ఆటోలో ఉన్న 15 నెలల పాపకు గాయాలయ్యాయి. చికిత్సకు వారిని స్థానికులు ఆస్పత్రికి తరలించారు.

నిత్యావసరాల అందజేత

హన్మకొండ: నగరంలోని అనాథలు, మానసిక వికలాంకులు, వృద్ధాశ్రమాలకు నిత్యావసర సరుకులతో పాటు ఇతర సహాయం అందిస్తున్నట్లు ప్రముఖ యోగా గురువు పోశాల శ్రీనివాస్ తెలిపారు. హనుమకొండ నక్కలగుట్టలోని యోగా సాధకుల సహాయంతో సేకరించిన నిత్యావసర వస్తువులను బుధవారం ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పర్యాటక శాఖ, హరిత కాకతీయ హోటల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత యోగా శిబిరం ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. జిల్లా కోర్టు సూపరింటెండెంట్ ఇందిర 50కిలోల బియ్యం అందించగా వాటిని ఆశ్రమాలకు అందించామని తెలిపారు. జిల్లా కోర్టు సూపరింటెండెంట్ ఇందిర, యోగా సాధకులు రవీందర్ రెడ్డి, రాజా, ఆనందం పాల్గొన్నారు.

అశ్రిత్‌కు అభినందనలు

హన్మకొండ: సివిల్స్‌లో 40వ ర్యాంక్ సాధించిన శ్రీసాయి అశ్రిత్‌ను పలువురు అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, బీఆర్‌ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, ఆ పార్టీ నాయకులు కందగట్ల సత్యనారాయణ, కురిమిండ్ల సదయ్య, కొంక హరిబాబు, కాజీపేట ఏసీపీ శ్రీనివాస్, తదితరులు.. అశ్రిత్‌ను కలిసి అభినందించారు. అలాగే, టీఎస్ ఎన్పీడీసీఎల్ ఫైనాన్స్ డైరెక్టర్ వి.తిరుపతి రెడ్డి, అసిస్టెంట్ సెక్రటరీ హేమంత్ కుమార్, ట్రాన్స్‌కో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ఎస్.అశోక్, తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ –327 యూనియన్ రాష్ట్ర బొద్దిరెడ్డి జశ్వంత్ కుమార్, హనుమకొండ జిల్లా కార్యదర్శి చిట్ల ఓదెలు, డీటీఎఫ్ రాష్ట్ర నాయకులు అటుకుల శ్రీనివాస్ రెడ్డి, కందుకూరి శ్రీనివాస్, బంధు, మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు



కోగిల్వాయిలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీఐ శ్రీనివాసరావు



శాయంపేటలో విత్తన షాపును తనిఖీ చేస్తున్న ఎస్సై వీరభద్రరావు

దామెర: కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని తహసీల్దార్ ఎండీ.రియాజుద్దీన్, పరకాల రూరల్ సీఐ శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని కోగిల్వాయి, సింగరాజుపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సీఐ శ్రీనివాసరావు, పసరగొండ కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ రియాజుద్దీన్ వేర్వేరుగా బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తేమ పేరుతో అధిక తరుగు తీయకూడదని సూచించారు. తూకంలో మోసం లేకుండా చూడాలని అన్నారు. తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులు తరలించేందుకు వాహనాలను సిద్ధం చేసుకోవాలని, రైతులు పడిగాపులు కాయకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై ముత్యం రాజేందర్, ఏపీఎం ఝాన్సీ, పీఏసీఎస్ డైరెక్టర్ గుండా చంద్రమోహన్, నిర్వాహకులు, రైతులు తదితరులు ఉన్నారు.

నాసిరకం విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్

శాయంపేట: విత్తన విక్రయ దుకాణదారుల నాసిరకం విత్తనాలను రైతులకు విక్రయిస్తే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని ఎస్సై వీరభద్రరావు హెచ్చరించారు. పరకాల ఫర్టిలైజర్ షాపుల్లో కాలం చెల్లిన విత్తనాలు దొరకడంతో శాయంపేట మండల కేంద్రంలోని విత్తన, ఫర్టిలైజర్ షాపులను బుధవారం తనిఖీ చేపట్టారు. విత్తన ప్యాకెట్లు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విత్తన విక్రయ దుకాణాల్లో విత్తనాలు రైతులకు విక్రయించినా, నకిలీ విత్తనాలు అమ్మినా, అధిక ధరలకు అమ్మకాలు చేసినా సదరు షాపు యాజమానులపై పీడీయాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు.

పరకాల జిల్లా పోరాటానికి 'సెల్ పాయింట్ల' మద్దతు

పరకాల: పరకాలను అమరవీరుల జిల్లాగా ప్రకటించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో జిల్లా సాధన కమిటీ చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సెల్ పాయింట్ దుకాణాల అసోసియేషన్ నాయకులు తెలిపారు. పరకాల పట్టణంలోని అమరధామంలో సాధన కమిటీకి తమ మద్దతును బుధవారం తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి, జిల్లా సాధన కమిటీ కన్వీనర్ దుబాసి వెంకటస్వామి, కౌన్సిలర్లు ఆర్‌పీ.జయంత్‌లాల్, కొలనుపాక భద్రయ్య, సెల్ పాయింట్ దుకాణాల అసోసియేషన్ నాయకులు గండ్ర శ్రీనివాస్‌రెడ్డి, పల్నాటి సతీష్, బీజేపీ నాయకులు దేవునూరి మేఘనాథ్, కె.విజయ్, సంఘ పురుషోత్తం, పిట్ట వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



సాధన కమిటీకి మద్దతు తెలుపుతున్న సెల్ పాయింట్స్ అసోసియేషన్ సభ్యులు

దివ్యాంగ బాలుడికి ఉపకరణాల అందజేత



విద్యారణ్యపురి: హనుమకొండలోని విద్యా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హసన్‌పర్తి మండలానికి చెందిన దివ్యాంగ బాలుడు అభిరామ్‌కు రూ.15 వేల విలువగల ఉపకరణాలను హనుమకొండలోని సంస్థ కార్యాలయంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బిల్ల మహేందర్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థి అభిరామ్‌కు పుట్టగానే పోలియో సోకడంతో రెండు కాళ్లు బలహీనంగా మారి సరిగా నడవలేని దుస్థితి వచ్చిందన్నారు. అలాగే, నిరుపేద మహిళ రాధికకు 25కిలోల బియ్యంతోపాటు నిత్యావసరాల కోసం రూ.2 వేల నగదు ఫౌండేషన్ ద్వారా అందజేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సలహాదారులు గురిజాల తిరుపతిరెడ్డి, దాతలు గజ్జల స్వరూపరాణి, వడ్లకొండ దయాకర్, ఫౌండేషన్ కార్యదర్శి కలకోట్ల నరేందర్, సభ్యులు రాపాక సోమయ్య, ఉదయశ్రీ, ప్రభాకర్, వీణావాణి, అంజనీదేవి, గురిజాల శశికళ, విష్ణుమూర్తి, కార్తిక, రాజు, సాగరిక, రజిత తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల సేవలు అభినందనీయం



సమావేశంలో మాట్లాడుతున్న నారాయణ

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు వారం రోజులుగా అందించిన సేవలు అభినందనీయమని కాకతీయ యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్లు ఈసం నారాయణ అన్నారు. హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ –1 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం.రాంబాబు ఆధ్వర్యంలో వారం రోజులుగా క్యాంపస్‌లో నిర్వహించిన ప్రత్యేక శిబిరంలో వలంటీర్లు పాల్గొని శ్రమదానం చేశారు. ఈమేరకు బుధవారం నిర్వహించిన ముగింపు సమావేశంలో నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేయూకు ఈనెల 25, 26, 27 తేదీల్లో న్యాక్ బృందం పర్యటించనున్న నేపథ్యంలో క్యాంపస్‌లో శ్రమదానం చేసినట్లు వివరించారు. సమావేశంలో కేడీసీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాంబాబు, సీనియర్ వలంటీర్లు వివేక్, ప్రదీప్, చైతన్య, సాయిప్రియ, నిఖిత, విద్వాన్, ప్రణవి, రవి, సంతోషిణి, యాకూబ్, ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు. కాగా, చివరిరోజు బుధవారం యూనివర్సిటీ క్యాంపస్ మొదటి గేట్ నుంచి రెండోగేట్ వరకు ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు శ్రమదానం చేశారు. పరిసరాలను శుభ్రం చేసి చెత్తాచెదారం తొలగించారు.

'సంరక్ష' ఆస్పత్రి కార్యవర్గం బాధ్యతల స్వీకరణ



కాశిబుగ్గ: వరంగల్‌లో వెంకట్రామ జంక్షన్ సమీపంలోని సంరక్ష సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నూతన చైర్మన్‌గా డాక్టర్ దొడ్డ రమేష్‌కుమార్ నేతృత్వంలోని నూతన కార్యవర్గం బుధవారం బాధ్యతలు స్వీకరించింది. ఇటీవల జరిగిన పాలకవర్గ సమావేశంలో పూర్తిగా నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఎన్నుకున్నారు. హాస్పిటల్ చైర్మన్‌గా డాక్టర్ దొడ్డ రమేష్‌కుమార్, వైస్ చైర్మన్‌గా డాక్టర్ కె.తిరుపతిరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్‌గా డాక్టర్ దిడ్డి శ్రవణ్‌కుమార్, మెడికల్ డైరెక్టర్‌గా డాక్టర్ అజిత్ మహ్మద్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రమేష్‌కుమార్ మాట్లాడుతూ పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు మరింతగా మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఆస్పత్రి డైరెక్టర్లు వైద్యులు తనూజరాణి, ఉషారాణి, సంధ్యారాణి, చంద్రశేఖర్‌ఆర్యా, మోహన్‌దాస్, రాంచందర్ ధరక్, లక్ష్మీదీపక్, పోలా నటరాజ్, మోహన్‌రావు, మోహన్‌రావు, మదన్, శ్రవణ్, మల్లేశ్వర్ పాల్గొన్నారు.

వామపక్ష, బహుజనులు ఐక్యం కావాలి

వరంగల్ చౌరస్తా: ప్రజా సమస్యల పరిష్కారానికి వామపక్ష బహుజన శక్తులు ఐక్యం కావాలని ఎంసీపీఐ (యూ) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. ఐతం నాగేష్ అధ్యక్షతన వరంగల్ అండర్ బ్రిడ్జిలోని ఓంకార్ భవన్‌లో బుధవారం జరిగిన సమావేశంలో రమేష్ మాట్లాడారు. తప్పుడు వాగ్దానాలు చేసి బూర్జువా పార్టీలు అధికారంలోకి వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు ద్రోహం చేసిన బూర్జువా దోపిడీ పాలకవర్గ పార్టీలతో ఒకటి రెండు సీట్లు కోసం వామపక్ష పార్టీలు పొత్తుల కోసం వెంపర్లాడుతున్నాయని వాపోయారు. ఈక్రమంలో కమ్యూనిస్టు వామపక్ష బహుజన శక్తులు ఫ్రంట్‌గా ఏర్పడి సెక్యులర్ ప్రజాస్వామిక శక్తులను కలుపుకొని అన్ని స్థానాల్లో పోటీ చేయాలని, ఎన్నికల అనంతరం ప్రజా సమస్యలపై పోరాడేందుకు సీపీఐ, సీపీఎం పార్టీలు, బహుజన వామపక్ష శక్తులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఎంసీపీఐ(యూ) రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు జూన్ 4, 5, 6 తేదీల్లో నర్సంపేటలోని వాసవి కల్యాణ మండపంలో జరుగనున్న సందర్భంగా 4న సాయంత్రం నర్సంపేటలో ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందని వివరించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు నర్ర ప్రతాప్, సుంచు జగదీశ్వర్, ఎగ్గెని మల్లికార్జున్, గోరంటాల శరత్ బాబు, రాయినేని ఐలయ్య, జడబోయిన నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్

కార్యకర్తలకు అండగా ఉంటా..



ఎమ్మెల్యే నరేందర్‌ను సన్మానిస్తున్న నాయకులు

కరీమాబాద్: పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. ఆత్మీయ సమ్మేళనాల్లో భాగంగా 40, 42వ డివిజన్లలో బుధవారం జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. వరంగల్ వాసులకు ఉపాధి కల్పించడానికి టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వైద్య సదుపాయం కోసం రూ.1100 కోట్లతో మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం, రూ.75 కోట్లతో బస్‌స్టేషన్ నిర్మాణం, పండ్ల మార్కెట్, కూరగాయల మార్కెట్, వాడవాడలో సీసీ రోడ్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. అలాగే, కలెక్టరేట్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మరుపల్ల రవి, పీఏసీఎస్ చైర్మన్ కేడల జనార్దన్, మాజీ కార్పొరేటర్లు భాగ్యలక్ష్మి, నాగపూరి వెంకటేశ్వర్లు, కేడల పద్మ, కొంతం తార మోహన్ రెడ్డి, పూజారి విజయ్, కర్ర కుమార్, అనిల్ కుమార్, సాధిక్, చంద్రకళ, ఎల్లగౌడ్, సదానందం, రామేశ్వర్, కృష్ణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక స్వావలంబన సాధించాలి

హసన్‌పర్తి: మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా పయనించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామకృష్ణ సూచించారు. హసన్‌పర్తి మండలం మల్లారెడ్డిపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత మగ్గం వర్క్ శిక్షణ కార్యకమం బుధవారం ప్రారంభమైంది. ఎఫ్‌ఎంఎం సాంఘికసేవా సమితి ఆధ్వర్యంలో 45 రోజుల పాటు శిక్షణ కొనసాగనుంది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ శిక్షణ పొందిన మహిళలకు బ్యాంక్ నుంచి రుణాలు ఇప్పించడానికి సహకారం అందిస్తానని చెప్పారు. అనంతరం మగ్గం వర్క్ కిట్ అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ కేతపాక శాంత, ఎఫ్‌ఎంఎం సాంఘిక సేవా సమితి కో ఆర్డినేటర్ సుదర్శన్, జిల్లా కో ఆర్డినేటర్ బత్తుల కరుణ, శిక్షకురాలు లత తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్‌గార్డెన్ వాకర్స్ ప్రమాణ స్వీకారం

హన్మకొండ చౌరస్తా: హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్ వాకర్స్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం గార్డెన్‌లోని నేరెళ్ల వేణుమాధవ్ కళాప్రాంగణలో బుధవారం జరిగింది. ఇటీవల బ్యాలెట్ పద్ధతిలో సాగిన ఎన్నికల్లో తక్కళ్లపల్లి శ్రీనివాస్ అధ్యక్షుడిగా గెలుపొందిన విషయం తెలిసిందే. కాగా, అధ్యక్షుడితో పాటు మిగిలిన కార్యవర్గ సభ్యులు అధికారికంగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ హాజరై నూతన కమిటీని సన్మానించారు. వాకర్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో పబ్లిక్‌గార్డెన్ వాకర్స్ సంఘం అధ్యక్షుడు తక్కళ్లపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ దాస్యం అభినవ్‌భాస్కర్, సంఘం గౌరవ అధ్యక్షుడు చల్లా లింగారెడ్డి, బాధ్యులు తడక కుమారస్వామి, సారంగపాణి, ఎల్లాగౌడ్, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, భారతి, గిరిజ, అన్నపూర్ణ, జాన్‌మహ్మద్, దేవానంద్, విజయ్‌కుమార్, గాంధీ, చంద్రమౌళి, జ్యోతి, రవికుమార్, సురేష్, రవి, వీణ, విజయ్, హరి, సందీప్ పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న చీఫ్‌విప్

జిల్లాస్థాయి ఆర్చరీ పోటీలు ప్రారంభం



కాజీపేట: సీఎం కప్ –2023 ఉమ్మడి వరంగల్ జిల్లా అర్చరీ క్రీడా పోటీలను కాజీపేట మండలం సోమిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో 60వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ బుధవారం ప్రారంభించారు. దిశా ఆర్చరీ అకాడమి ఆధ్వర్యంలో జరుగుతున్న పోటీలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. కాజీపేట ఇన్‌స్పెక్టర్ సార్ల రాజు, కోచ్ రాజు, మోడెం రాజేష్, సునీల్, గిరి, కార్తీక్, కౌశిక్‌సాయి పాల్గొన్నారు.

గాలి బీభత్సం

- లేచిపోయిన ఇంటి పైకప్పు రేకులు
- రోడ్డుపై విరిగిపడిన చెట్లు



గాలి దుమారానికి దెబ్బతిన్న ఇంటి పైకప్పు రేకులు



చెట్లను తొలగిస్తున్న సర్పంచ్ రమేష్

ఐనవోలు: మండలంలో బుధవారం సాయంత్రం ఈదురుగాలులు బలంగా వీచగా స్వల్పంగా వర్షం కురిసింది. ఒక్కసారిగా గాలి దుమారం చెలరేగడంతో రోడ్డుకు ఇరువైపులా చెట్లు విరిగి పడ్డాయి. కక్కిరాలపల్లి గ్రామంలో పలు ఇళ్లపై ఉన్న రేకులు లేచిపోయాయి. గాలి బీభత్సం సృష్టించడంతో చెట్లు నెలకొరిగాయి. రోడ్డుకు అడ్డంగా పడిన చెట్లను డోజర్ సాయంతో సర్పంచ్ రమేష్ తొలగించారు. విద్యుత్ లైన్‌లు దెబ్బతినగా సుమారు ఆరు గంటల పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం జరిగింది.

రెడ్డి కార్పొరేషన్ హామీ అమలుచేయాలి



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న జయపాల్‌రెడ్డి, తదితరులు



కమలాపూర్‌లో..

శాయంపేట: రాష్ట్రంలోని రెడ్డి కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ కేటాయిస్తామన్న హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు గోపు జయపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు డీటీరెడ్డి అధ్యక్షతన ముఖ్యకార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడమే కాకుండా, రూ.వేయి కోట్ల నిధులు కేటాయించి రెడ్ల సామాజిక ఎదుగుదలకు సహకరించాలని కోరారు. పేద రెడ్ల విద్యార్థులు ఆర్థికంగా ఎదగడానికి ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలని సూచించారు. మడికొండలో జూన్1న నిర్వహించనున్న రెడ్డి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు విద్యాసాగర్‌రెడ్డి, గొంగిడి ప్రభాకర్‌రెడ్డి, ఎస్‌రెడ్డి హంసారెడ్డి, చిట్టిరెడ్డి రాజిరెడ్డి, బండ జయపాల్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, కిషన్‌రెడ్డి, నరేష్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, ప్రపంచరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి ఆత్మీయ సమ్మేళనం వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

కమలాపూర్: రెడ్డి ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో జూన్ 1న హనుమకొండ జిల్లా మడికొండలోని రెడ్డి కన్వెన్షన్ హాల్‌లో జరుగనున్న రెడ్డి ఆత్మీయ సమ్మేళనం వాల్‌పోస్టర్లను కమలాపూర్‌లో రెడ్డి కుల బాంధవులతో కలిసి రెడ్డి జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చందుపట్ల నర్సింహారెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డి ఆత్మీయ సమ్మేళనానికి రెడ్డి కులస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కట్కూరి విజయతిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండపెల్లి మల్లారెడ్డి, రెడ్డి కులస్తులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీకి పలువురి రాజీనామా



మిట్టపెల్లి సుభాష్

కమలాపూర్: కమలాపూర్ మండలంలోని దేశరాజుపల్లి ఉపసర్పంచ్, ఇద్దరు వార్డు సభ్యులు, యూత్ సభ్యులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈమేరకు బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడికి తమ రాజీనామాలు అందజేసినట్లు ఉపసర్పంచ్ మిట్టపెల్లి సుభాష్, వార్డు సభ్యులు భవాని, మానస బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము హుజూరాబాద్ ఉప ఎన్నిక సమయంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరామని, అప్పటి నుంచి ఇప్పటి వరకు పార్టీలో నమ్మకంగా పని చేసినప్పటికీ బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తమపై నిందలు వేస్తూ తాము కోవర్టులుగా పని చేస్తున్నామంటూ అవమానాలకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో ఉన్న అంతర్గత విభేధాలు, స్వలాభాల కోసం ఉన్న నాయకులు గ్రామ అభివృద్ధికి సహకరించకపోవడం, ఉప ఎన్నికకు వచ్చిన నిధులు ఖర్చు చేయకపోవడం, ప్రజల అవసరాలను నిర్లక్ష్యం చేస్తూ కార్యకర్తలను పట్టించుకోకపోవడం, ప్రజాప్రతినిధులు వస్తున్నప్పుడు సమాచారం కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. స్వంత పార్టీ వారిని ఇబ్బందులకు గురి చేస్తూ సెల్‌ఫోన్‌లో మాట్లాడిన మాటలను రికార్డు చేసి వాటిని ఎడిటింగ్ చేసి పార్టీని, పార్టీ క్యాడర్‌ను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్న తీరుతో కలత చెంది బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు వెల్లడించారు.

కార్మికులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

నయీంనగర్: బీఆర్‌ఎస్ పాలనలో కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. కార్మిక, ఉద్యోగ సంక్షేమ మాసోత్సవంలో భాగంగా హనుమకొండ పోచమ్మకుంట పీహెచ్‌సీలో కార్మికుల సంక్షేమం కోసం నిర్వహిస్తున్న సంపూర్ణ ఆరోగ్య పరీక్షల కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 19వేల మంది కార్మికులకు 23రకాల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా మే 31న భారీ ర్యాలీ, బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో 54వ డివిజన్ కార్పొరేటర్ గుంటి రజిత, నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కార్మికులకు పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

సీపీని కలిసిన బల్దియా కమిషనర్



సీపీకి పూలమొక్క అందజేస్తున్న కమిషనర్



కమిషనర్‌కు మొక్క అందజేస్తున్న రిజ్వానా

వరంగల్ అర్బన్ / వరంగల్ క్రైం: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన షేక్ రిజ్వాన్ బాషా.. వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్‌ను సీపీ క్యాంపు కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమొక్క అందజేశారు. అనంతరం పలు విషయాలపై ఇరువురు చర్చించుకున్నారు. షేక్ రిజ్వాన్ బాషాను ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్ కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

కమిషనర్‌కు అభినందనలు

న్యూశాయంపేట: గ్రేటర్ వరంగల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన షేక్ రిజ్వాన్ బాషాను మైనారిటీ రైట్స్ ప్రొటెక్షన్ ఫ్రంట్ (ఎంఆర్‌పీఎఫ్), టీఎస్ మైనారిటీ ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్ (టీఎస్ మెసా) ప్రతినిధులు మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి సన్మానించారు. కార్యక్రమంలో మెసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోఫిఖుర్ – రహమాన్, ఎంఆర్‌పీఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాజీమహ్మద్, జుబేదా, సయ్యద్ అక్బర్, మెసా వరంగల్, హనుమకొండ జిల్లాల బాధ్యులు మహ్మద్ అజీజ్, నన్నేసాబ్, జిలానీ పాషా, ఎస్‌కే.అహ్మద్, హసన్ అలీ, అఫ్సర్, నజీర్, గౌస్, బీఆర్‌ఎస్ నాయకుడు మహ్మద్ నయిమ్ పాల్గొన్నారు.